క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

మహేశ్వరం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఇన్‌చార్జి ఎంపీపీ సునీత నాయక్ అధ్యక్షతన నేడు(శని వారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీఓ నర్సింహ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరవుతున్నారని తెలి పారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికా రులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బడంగ్‌పేట్: బాలాపూర్ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలి పివేస్తున్నట్లు ఏఈ రాజు ఓ ప్రకటనలో తెలి పారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా శని వారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఏర్పడుతుందని తెలి పారు. విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని బాలా పూర్, ఎల్మేటినగర్, అంజిరెడ్డి కాలనీ, సాయి నగర్, విజయదుర్గ కాలనీ, వివేకానందనగర్, బృందావన్‌కాలని, వేంకటేశ్వర కాలనీ, దేవత లగుట్ట, బాలాపూర్ టౌన్, సీపీఎస్ఆర్ కాలనీ, రాయల్ కాలనీ ఫేస్ 1,2,3,4, గ్రీన్ సిటీ, డ్రీమ్ సిటీ, సీతా ఎవెన్యూ, నక్షత్ర కాలనీ, రఘువంశీ కాలనీ, కొత్తపేట తదితర ప్రాంతాల పరిధిలో సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

దివ్యాంగుల ఆశ్రమానికి చేయూత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్ గుల్ మాతృదేవోభవ అనాథ మానసిక దివ్యాం గులకు బడంగ్‌పేటలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన రవి దంపతులు చేయూత నందిం చారు. శుక్రవారం బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. మతి స్థిమితం లేని అనాథలకు సహాయం అందించాలని ఆశ్రమ నిర్వా హకులు గట్టు గిరి కోరారు. కార్యక్రమంలో అల్లదుర్గం రవి, జ్యోతి, సాయి నిఖిత, ఆశ్రమ సిబ్బంది ఉన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో అక్షితరెడ్డికి కాంస్య పతకం

వనస్థలిపురం: ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలిలో ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహించే సౌత్ ఇం డియా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ (మెన్ అండ్ ఉమెన్) పవర్ లిఫ్టింగ్ ఛాంపి యన్‌షిప్-2023 పోటీల్లో ఎల్‌బీనగర్ కొత్త పేటకు చెందిన జనమోల్ల అక్షితరెడ్డి 75 కిలోల విభాగంలో తెలంగాణ తరపున కాంస్య పతకం గెలుపొందింది. అక్షితరెడ్డి పతకం గెలువడంపై తల్లిదండ్రులు భీంరెడ్డి, అరుణారెడ్డి, బంధు వులు, స్నేహితులు, కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఆమె మరిన్ని పత కాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్లో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 21, వంకాయ 18, బెం డ 45, పచ్చిమిర్చి 50, కాకర 45, బీర 45, క్యాబేజీ 19, ఫ్రెంచిబీన్స్ 45, క్యారెట్ 21, దొం డ 23-25, చిక్కుడు 23-28, గోకర 50, బీట్ రూట్ 15, క్యాప్సికం 55, ఆలు 18-23, దోస 23, సొర 11, పొట్ల 13, ఉల్లిగడ్డ 20, చామగడ్డ 60. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

సేవలతోనే సమాజంలో గుర్తింపు

జెడ్పీటీసీలు వెంకటేశ్, దశరథ్‌నాయక్

కడ్తాల్: సేవా కార్యక్రమాలతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, కడ్తాల్ జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ ఆనంద్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని పలుచోట్ల మొక్కలు నాటడంతో పాటు, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవభావం అలవర్చుకోవాలని, ఆప దలో ఉన్నవారికి తమవంతు సహాయం చేయాలని సూచించారు. పర్యావరణ రక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని, పేద ప్రజలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, తులసీరాం, ఎం పీటీసీ ప్రియారమేశ్, నాయకులు.. లాయక్‌అ లీ, నర్సింహ, పాండు, మహేశ్, సేవ్యా, గణేశ్, వినయ్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరి ధిలోని ముర్తుజపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలో శుక్రవారం గ్రామానికి చెందిన మెండె చంద్రశేఖర్, బోదాసు చంద్రశేఖర్ విద్యార్థు లకు స్టడీ మెటీరియల్, బహుమతులు అందిం చారు. పాఠశాలకు భారత రాజ్యాంగం పుస్త కాన్ని బహూకరించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మణిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయుడు ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనమైన గణతంత్రం



పహాడీషరీఫ్: జాతీయ జెండా రంగుల్లో స్కార్ఫ్ ధరించిన జల్‌పల్లి ఏఈ ఇష్రత్ ఆయేషా

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- పట్టణాలు, గ్రామాల్లో ర్యాలీలు
- జాతీయ స్ఫూర్తిని నింపిన రిపబ్లిక్ డే



సరూర్‌నగర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి



శ్రీరాం కాలనీలో 100 మీటర్ల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న భవిష్య పాఠశాల విద్యార్థులు



మీర్‌పేట కార్పొరేషన్ కార్యాలయంలో...

మహేశ్వరం: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశా లలు, ప్రైవేట్ కంపెనీల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని దేశభక్తిని చాటారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీపీ సునీత నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహ మూద్ అలీ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నర్సింహ, మహిళా సమాఖ్య భవన్‌లో ఐకేపీ సత్య నారాయణ, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీ ఎం, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ సుజాత, మండల విద్యావనరుల కార్యాలయంలో ఎంఈఓ కృష్ణ, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సీఐ వీణారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ ముని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో..

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యా లయం వద్ద కమిషనర్ అల్లూరి వాణి జాతీయ జెం డాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ ఎం.దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, డీఈ గోపీనాథ్, ఆర్ఓ అంజన్‌రెడ్డి, మేనేజర్ వెంకట్‌రెడ్డి, ఏఈ శ్రీనివాసులు, కార్పొరేటర్లు, శానిటేషన్ సూప ర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మీర్‌పేట అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి పలు కాల నీలు, బస్తీలలో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో ధరావత్‌స్వామి నాయక్, బాలకృష్ణ, వరికుప్పల శివ, శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, సంతోష్ పాల్గొ న్నారు. టీకేఆర్ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే, కళా శాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, కళాశాల సెక్రటరీ తీగల హరినా థ్‌రెడ్డి, ట్రెజరర్ అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. అనం తరం కళాశాల ఆవరణలో కృష్ణారెడ్డి మొక్కను నాటారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో..

హుడాకాంప్లెక్స్: 75వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వ రకాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెం డాను ఆవిష్కరించారు. రోడ్ నెం-3లోని కమ్యూని టీహాల్‌లో అధ్యక్షుడు ధనంరెడ్డి, గ్రంథాలయ భవ నంలో కార్యదర్శి శ్రీనివాసచారి మువ్వన్నెల జెండా లను ఎగురవేశారు. అనంతం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, కోశాధికారి శంకర్, జాయింట్ సెక్రట రీలు సత్తిబాబు, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

దేశభక్తిని చాటుకున్న ఆయేషా

పహాడీషరీఫ్: భారత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీ ఏఈ ఇష్రత్ ఆయేషా జాతీయ జెండా రంగుల్లో స్కార్ఫ్ ధరించి దేశభక్తిని చాటారు.

కందుకూరు మండలంలో..

కందుకూరు: గణతంత్ర దినోత్సవ వేడుకలను మం డలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సూరజ్‌కుమార్, తహ సీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోపాల్, ఎంపీ డీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో ఎంపీడీఓ వెంక ట్రాములు, పీఏసీఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ చంద్రశేఖర్ జాతీయ జెండాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంద జ్యోతిపాండు, జెడ్పీ టీసీ జంగారెడ్డి, వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జయేందర్, కోఆప్షన్ సభ్యుడు సులేమాన్, డీఏఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట: టీకేఆర్ కళాశాలలో మొక్క నాటుతున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో..



మహేశ్వరం తహసీల్దార్ కార్యాలయంలో..



హుడాకాంప్లెక్స్: వేంకటేశ్వరకాలనీ వేడుకల్లో కాలనీ ప్రతినిధులు



మహేశ్వరం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ సునీత



కందుకూరు ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ తదితరులు



బడంగ్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో మేయర్, నాయకులు



కందుకూరు తహసీల్దార్ కార్యాలయంలో..



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ దేవేందర్ గౌడ్



విద్యార్థుల ప్రదర్శన

ఉత్తమ సేవలకు ప్రశంసలు



కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆర్డీఓ సూరజ్‌కుమార్

కందుకూరు: విధి నిర్వహణలో విశేష సేవలందిం చిన ముగ్గురు అధికారులు ప్రశంసా పత్రాలు పొం దారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన గణ తంత్ర వేడుకల సందర్భంగా కందుకూరు ఆర్డీఓగా ఉత్తమ సేవలు అందించిన సూరజ్‌కుమార్‌కు జిల్లా కలెక్టర్ శశాంక్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అయనతో పాటు కందుకూరు తహసీల్దార్ గోపాల్, ఏపీఓ రవీందర్‌రెడ్డి ప్రశంసా పత్రాలను అందుకు న్నారు. ముగ్గురు అధికారులను పలువురు అభినం దించారు.

ప్రతిభకు పురస్కారం

పహాడీషరీఫ్: మహేశ్వరం ఎస్ఓటీ ఎస్ఐగా పనిచే స్తున్న ఎ.ఎ.రాజు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 1,760 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని అంతరాష్ట్ర ముఠాను అరెస్ట్ చేశారు. అలాగే బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముబారక్ సిగర్ రౌడీషీటర్ హత్య కేసును 24 గం టల్లో ఛేదించి.. ఎనిమిది మంది రౌడీషీటర్‌లను అరెస్ట్ చేయడంలో కీలకంగా వ్యవహరించారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ రాజు

పోలీస్ ఉన్నతాధికారుల ప్రతిపాదనల మేరకు కలె క్టర్ శశాంక గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

మాడ్గుల: మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిప ల్లిలో రూ.3లక్షలతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శుక్రవారం ఎంపీపీ పద్మారెడ్డి ప్రారంభించారు. దశలవారీగా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అభివృ ద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ పద్మ, ఉపసర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు వెం కట్ రెడ్డి, మహేష్‌గౌడ్, వెంకటయ్య, పంచాయితీ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణ హౌస్ పెయింటర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వస్పుల మహే శ్‌ను ఎన్నుకున్నారు. ఆమనగల్లు పట్టణంలో శుక్ర వారం నిర్వహించిన హౌస్ పెయింటర్స్ అసోసి యేషన్ కార్యవర్గ సమావేశంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వస్పుల మహేశ్, ఉపా ధ్యక్షుడిగా మహేశ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, కోశా ధికారిగా వెంకటేశ్, సభ్యులుగా సయ్యద్, మస్తాన్, శేఖర్, నందు, దేవ, జంగయ్య ఎన్నుకున్నారు.

భోజనశాల ప్రారంభం

తలకొండపల్లి: గ్రామంలో మౌలిక వస తులు కల్పిస్తామని సర్పంచ్ సంగీత అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని శుక్రవారం మండల పరిధిలోని వెల్జాల్‌లో జిల్లా పరిషత్ నిధుల నుంచి నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ (భోజ నశాలను)ను జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహ్మాన్‌తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్, మాజీ ఎం పీటీసీ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తలకొండపల్లి: వ్యవసాయానికి అనుబం ధంగా గొర్రెలు, మేకల పెంపకం చేప ట్టాలని ఎంపీడీఓ శ్రీకాంత్ అన్నారు. శుక్ర వారం తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గొర్రెలు, మేకల పెంపకందారుల క్యాలెండర్‌ను పెంపకందారులతో కలిసి ఎంపీడీఓ ప్రారంభించారు. కార్యక్రమంలో పెంప కందారులు జిల్లెల పెంటయ్య, తిరుపతి, రాములు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

సర్పంచ్ కుమార్

తలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. విద్యార్థులు తాము కోరుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విద్యాభ్యాసం కొనసాగించాలని సూచిం చారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చం ద్రధనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లల్లో ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, నాయకులతో కలిసి సర్పంచ్ కుమార్ రూ.12 లక్షల విలువ చేసే 3 డిజిటల క్లాస్ బోర్డులను ప్రారంభిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు శోభారాణి, ఉప సర్పంచ్ సుధా కర్, కార్యదర్శి, వార్డు సభ్యులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

‘నేలతల్లి’ సేవలు అభినందనీయం

సీఐ శివప్రసాద్



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సీఐ శివప్రసాద్

కడ్తాల్: స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ శివప్ర సాద్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ‘నేలతల్లి’ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులు, విక లాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సేవ చేయాలనే ఆలోచనతో యువకులు నేలతల్లి ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమా లను చేపట్టడం అభినందనీయమని అన్నారు. అనంతరం 200 మందికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు చంటి, జెడ్పీటీసీ దశరథ్‌నా యక్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పం చ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, బీచ్యానా యక్, చందోజీ, లాయక్‌అలీ, వెంకటేశ్, జహంగీర్ అలీ, ఫౌండేషన్ సభ్యులు శ్రీను, జయేందర్, హరి, సిద్ధు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘ఈపాస్’ ద్వారానే ఎరువుల విక్రయాలు

ఏఓ రాజు

తలకొండపల్లి: ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరు వులను విక్రయించాలని ఏఓ రాజు అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేం ద్రాన్ని తహసీల్దార్ రంగారెడ్డితో కలిసి ఏఓ తనిఖీ నిర్వహించారు. ఫర్టిలైజర్ నిల్వలు, స్టాక్ రిజిస్ట ర్లను పరిశీలించారు. యాసంగి సీజన్‌కు అవస రమగు ఎరువులను నిల్వ చేసుకోవాలని ఏఓ చెప్పారు. 59 మెట్రిక్ టన్నుల డీఏపీ, 25 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏఓ తెలిపారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ రంగారెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

వైస్ ఎంపీపీ ఆనంద్

కడ్తాల్: క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని కొండ్రిగాన్ బోడ్ తండా పంచాయతీ పరిధిలోని పెద్దారెడ్డి చెరు వుతండాలో కేపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్న మెంట్‌ను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక వికా సంతో పాటు, ఒత్తిడిని జయించవచ్చని, ఆరోగ్య మయ జీవితానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు, యువకులు చదువుతో పాటు, క్రీడలపై దృష్టిసారించాలని కోరారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మరింత ప్రోత్సాహం అందించి వారిలో దాగిఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపస ర్పంచ్ శ్రీనునాయక్, నాయకులు రాఘవేందర్, రాజు, వినయ్, వెంకటేశ్, గణేశ్‌నాయక్, సైదులు తదితరులు ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఆనంద్

